# సింగిల్ పేజీ కథలు

## విధి విలాసం

''గీతా! రెండు రోజ   ్లో తిరిగొస్తానుగా. అయినా ఈ మాత్రం దా  కే దిగులెందుకు. కంపెనీ పని పూర్తికాగానే రెక్క  లు కట్టుకొని వచ్చి వాలనా. రాజేంద్ర జాగ్రత్త'' కన్నీళ్లతో తననే చూస్తున్న భార్యను ఓదార్చా  పు రాజేష్. కొడుకును ముద్దాడి కారెక్కాడు.

పెళ్ళయ్యాక నాలుగేళ్లలో ఏనాడూ భర్తకు దూరంగా వుండలేదు సంగీ  భర్త క్యాంప్ వెళుతున్నానని చెప్పగానే దుఃఖం  ముంచుకొచ్చింది. కొడుకు చేయిపట్టి వూపు  ా భర్తకు టాటా చెప్పింది. కారు కనుమరుగ  ్యంతవరకు అలాగే నిలబడిపోయింది.

అదే పనిగా కాలింగ్‌బెల్ మె  గుతుంటే ఉలిక్కిపడి లేచింది సంగీత.

'ఆయన క్యాంప్ వెళ్లారు  దా, ఇప్పుడు మా ఇంటికొచ్చేవారెవర  ?' అనుకుంటూ తలుపు తీసింది.  వరో అపరిచితుడు.

''ఇది రాజేషయ్యగారిల్లే  ండీ?'' వినయంగా అడిగాడు.

అవునన్నట్లు తలూపింది  ంగీత.

''క్షమించడమ్మా. అ  య్యగారెళ్తున్న కారుకు యాక్సిడెంట్ అయ్యి  దట. అయ్యగారికి బలమైన దెబ్బలే తగిల  యట. చూసినవారెవరో కింగ్‌జార్జ్ హాస్పి  ల్‌లో చేర్పించారు. విషయం మీకు చె  ప్పాలని వచ్చానమ్మా'' అన్నాడావ్యక్తి.

యాక్సిడెంట్, బలమైన  బ్బలు... ఇవి మాత్రమే వినపడ్డాయి సంగీ  కు. తరువాత ఏమయ్యిందో తెలియదు.  ళ్లు తెరిచేసరికి హాస్పిటల్ బెడ్‌పై వుంది. ప  నే బాబునెత్తుకొని దిగులుగా కూర్చుని వుంది ఇ  టి ఓనర్ భార్య లలితమ్మ.

జరిగిన సంగతి జ్ఞాపకం  ేసుకుంది సంగీత. ''ఆయనకెలా వుంది ఆంటీ'' కన్నీటిని దిగమింగుతూ ఆత్రంగా అడిగింది.

''రాజేష్ బాబుగారు మన  క లేరమ్మా. అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లు జ  ిగాయి. నీకెప్పుడు మెలకువ వస్తుందా అని అ  తా ఎదురుచూస్తున్నారు. ఇలాంటప్పుడే నీవు  ైర్యంగా వుండాలి'' లలితమ్మ ఇంకా ఏదేదో చెప్తు  ే వుంది.

అవేవీ సంగీతకు వినిపి  డంలేదు. గుడ్లప్పగించి చూస్తుండిపోయింది.

యాంత్రికంగా ఎవరేం చెప్పినా చేసింది సంగీత.

''మీ వాళ్లెవరైనా వున్నారామ్మా?'' ఎవరో అడిగారు.

అంతవరకు ఆపుకున్న దుఃఖం కట్టలు తెంచుకుంది. ఎవరూ లేరనాలా లేక అందరుండీ ఎవరూ లేని అనాథనని చెప్పాలా? తలపట్టుకొని బోరున ఏడ్చింది సంగీత.

సంగీత ఒంటరిదయింది. భర్త చనిపోతే భార్యకు ఉద్యోగమివ్వడానికి తన భర్త పనిచేసేది



ప్రైవేటు కంపెనీ. పైగా ఉద్యోగంలో చేరి రెండేళ్లు కూడా పూర్తికాలేదు.

''నీ భర్తకు రావలసిన డబ్బు'' అంటూ యాభైవేల రూపాయల దాకా చేతికిచ్చిపోయారు కంపెనీవాళ్లు. తనవారి దగ్గరకు వెళ్తేనో.. ఇంత జరిగాక నన్ను రానిస్తారా? గతం కళ్లముందు మెదిలింది.

ప్రాణంకంటే పరువు మర్యాదలే ముఖ్యమనేవాడు రాజారావు. సంజయ్, సంగీత ఇద్దరు పిల్లలు ఆయనకు. రాజారావుకు ఆరోప్రాణం సంగీత. బంధువులు వద్దంటున్నా వినకుండా సంజయ్‌తో సమానంగా సంగీతను కూడా చదివించాడు.

సంజయ్ స్నేహితుడు రాజేష్. అలా రాజేష్ సంగీత దగ్గరయ్యారు. విషయం తండ్రి చెవిలో వేశాడు సంజయ్.

రాజేష్ ఒక అనాథ శరణాలయం నుండి వచ్చాడు. తల్లిదండ్రులెవరో కులగోత్రాలేమిటో తెలియదు. అలాంటి అనామకునికి తన కూతుర్నిచ్చి పెళ్లి చేయడమా? అందరి ముందూ తలెత్తుకుని తిరగ్గలనా? అందుకే ససేమిరా వీలు కాదన్నాడు రాజారావు.

సంజయ్, తండ్రికి నచ్చజెప్పాడు. సంగీత మొండికేసింది. అయినా పట్టిన పట్టు విడవలేదు రాజారావు. ఫలితం... సంగీత, రాజేష్‌ల ప్రేమ వివాహం. ఎవరికీ తెలియనంత దూరం వచ్చేశారు. ఉద్యోగం దొరక్క రెండేళ్లు తినీ తినక జీవించారు. ఉద్యోగం దొరికి హాయిగా జీవిస్తున్న తరుణంలో విధి వక్రీకరించింది.

కూతురు మరణించిందని తండ్రి శ్రాద్ధ ఖర్మలు జరిపించాడని తెలిసి బాధపడింది సంగీత. అలాంటి తండ్రి తనను ఆదరిస్తాడా? అవమానించి గెంటేస్తాడా? ఏమైనా చెడి పుట్టినిల్లు చేరేదానికంటే ఆత్మాభిమానంతో పాచిపని చేయడమైనా మంచిది అంటూ ఆలోచిస్తూ కొడుకు ఏడుపుతో ఈలోకంలోకి వచ్చింది సంగీత.

నెల నెలా వడ్డీ వచ్చేవిధంగా కొంత డబ్బు బ్యాంకులో వేసింది. కుట్టుమిషన్ కొనింది. చిన్నప్పుడు హాబీగా నేర్చుకున్న టైలరింగ్ ఇప్పుడు పనికొచ్చింది. ట్యూషన్లుకూడా చెప్పేది. తానేమైనా సరే రాజేష్‌ను పెంచి ప్రయోజకున్ని చేయాలి. అదే తన జీవిత లక్ష్యం అని నిశ్చయించుకుంది సంగీత.

'కష్టపడి చదవాలి. ఉద్యోగం రావాలి. తల్లిని సుఖపెట్టాలి. నాకున్న ఈ ఒక్క కోరికను తీర్చుస్వామీ' అంటూ దేవుని ప్రార్థించేవాడు రాజేంద్ర.

తల్లి ప్రోత్సాహానికి తోడు స్కాలర్‌షిప్ లభించడంతో డిగ్రీ పూర్తి చేశాడు. తల్లి ఆరోగ్యం క్షీణించింది. రాత్రిపూట అప్పుడప్పుడు దగ్గుతూ వుంటుంది. అమ్మ ఇక కష్టపడలేదు. ఆమెకు విశ్రాంతి కావాలి. అందుకే పై చదువులకు వెళ్లకుండా ఉద్యోగ ప్రయత్నం మొదలుపెట్టాడు రాజేంద్ర.

లైబ్రరీకి వెళ్లడం, న్యూస్‌పేపర్‌లో వాంటెడ్ కాలం చూడటం, ఉద్యోగానికి అప్లికేషన్ పంపడం రాజేంద్రకు నిత్యకృత్యమైంది. అప్లికేషన్, పోస్టల్ ఖర్చులు అంటూ అమ్మ సంపాదన ఖర్చు చేస్తూనే వున్నాడు. ఇంటర్వ్యూలకు వెళ్తున్నాడు. నిరాశతో ఇంటికి వస్తున్నాడు.

దిన దినానికి తనకిక ఉద్యోగం రాదేమో అనే దిగులు పట్టుకుంది. ఉదయం వెళ్లిన వాడు ఏ

రాత్రికో ఇల్లు చేరుకుంటున్నాడు.

''ఉద్యోగం రానంతమాత్రాన దిగులెందుకు బాబూ. నాలాగ నలుగురికి ట్యూషన్ చెప్పుకున్నా బతుకు గడిచిపోతుంది'' అంటూ కొడుక్కి ధైర్యం చెప్పేది సంగీత.

దిగులుతో కృశించిపోతున్న కొడుకుని చూసి కడుపు తరుక్కుపోతోంది తల్లికి. 'అయినా తాను మాత్రం చేయగలిగింది ఏముంది. వాని తలరాత ఎలా వుంటే అలా జరుగుతుంది' అనే వైరాగ్య భావాలు మొదలయ్యాయి ఈ మధ్య సంగీతలో.

ఏ ఇంటర్వ్యూకు వెళ్లినా సిఫార్సైనా వుండాలి లేదా దక్షిణ అయినా సమర్పించుకోవాలి. ఉత్త చేతుల్తో ఇంటర్వ్యూకు వెళ్లడం తెలివితక్కువతనం అన్న నిశ్చయానికొచ్చాడు రాజేంద్ర.

ఇప్పుడు రాజేంద్ర లైబ్రరీకి వెళ్లడం లేదు. పేపర్ చూడటం లేదు. గతంలో ఇంటర్వ్యూలకు వెళ్లిన ఏ ఆఫీసునుంచైనా అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ వస్తుందేమో అనే ఆశ మొదలైంది. పోస్టాఫీసుకు వెళ్లడం, ఏ ఉత్తరాలు రాలేదంటే పార్కుకు వెళ్లి ఏ అర్ధరాత్రో ఇల్లు చేరడం ఇది రాజేంద్ర దినచర్యగా మారింది.

మనిషికి నీరసంగా అనిపిస్తే పోస్టాఫీసుకు వెళ్లకుండా ఇంటిముందు కూర్చొని పోస్ట్‌మ్యాన్ కోసం ఎదురు చూడసాగాడు. తలపై టోపీతో, ఉత్తరాల కట్ట చంకలో ఇరికించుకొని గజేంద్రుని రక్షించేందుకు వచ్చే విష్ణువులా తన ఇంటివైపే వస్తున్నాడు పోస్ట్‌మాన్.

నీరసం వదిలింది. ఉత్సాహంగా లేచి నిలబడ్డాడు రాజేంద్ర.

'నీ ముఖానికి ఉత్తరం కూడానా' అన్నట్లు నిర్లక్ష్యంగా రాజేంద్రవైపు ఓ చూపు విసిరి పక్క ఇంటివైపు వెళ్లాడు పోస్ట్‌మాన్.

గుండెల్లో బాకు దింపినట్లయింది. 'ఏజ్‌బార్ అవుతోంది. నాకిక ఉద్యోగం రాదు. నా జీవితం వ్యర్థం' అని తెల్లవార్లూ కుళ్లి కుళ్లి ఏడ్చాడు రాజేంద్ర. 'నన్ను మన్నించమ్మా' అంటూ పలవరిస్తున్నాడు.

కొడుకుపై చేయివేసి పక్కనే పడుకుంది సంగీత.

ఎనిమిది గంటలైనా నిద్రలేవలేదు రాజేంద్ర.

'పిచ్చివాడు రాత్రంతా సరిగా నిద్రలేదు కదా. పడుకుని వుంటాడు' అనుకుంటూ టిఫిన్ తయారు చేసింది సంగీత.

''టిఫిన్ చేసి మళ్లీ పడుకుందువు లేమ్మా'' అంటూ కొడుకును లేపింది.

రాజేంద్రలో ఏ చలనం లేదు. ''రాజేంద్రా'' గావుకేక వేస్తూ కుప్పకూలిపోయింది సంగీత.

ఇరుగు పొరుగు కలిసి రాజేంద్రకు అంత్యక్రియలు పూర్తిచేసి ఇంటికొచ్చారు.

''రాజేంద్రకు టెలిగ్రామ్'' అంటూ వచ్చాడు పోస్ట్‌మాన్.

అసిస్టెంట్ మేనేజరుగా రేపే వచ్చి డ్యూటీలో చేరాలని వరంగల్ నుండి వచ్చిన టెలిగ్రాం అది.

''నా కొడుక్కు ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం వచ్చింది'' అంటూ నవ్వసాగింది సంగీత.

'ఒక్కరోజు ముందు ఈ టెలిగ్రాం వచ్చి వుంటే రాజేంద్ర ఇలా పోయేవాడు కాదుకదా. విధి విలాసం ఎంత చిత్రమైంది' అనుకుంటూ వెళ్లిపోయారు.

'నా కొడుక్కు ఉద్యోగం వచ్చింది' అని చెబుతూ తిరుగుతూనే వుంది సంగీత.

**-టి.రామాంజనేయులు**

(హాలహర్వి)

# ఆనందం

**పా**పారావు బంగారం కొట్లో పనిచేస్తున్నాడు.

యజమానిచ్చే జీతం రాళ్లతో నాలుగు వేళ్లూ లోపలికి పోవడానికే భారమైపోతున్న నేపథ్యంలో.. వైరుబుట్టలల్లుకుంటూ, పిల్లల బట్టలు కుట్టుకుంటూనే వేన్నీళ్లకు చన్నీళ్లు తోడన్నట్లు తానుకూడా సహకరిస్తుంటుందా ఇల్లాలు పద్మావతి.

సూర్యాంబ వాళ్లకి ఒక్కగానొక్క సంతానం. అల్లారుముద్దుగా పెంచుకుంటూ, అపురూపంగా చూసుకుంటూ పదోతరగతి దాకా చదివించారు ఎన్నో తంటాలుపడి. ఆ తర్వాత ఇంటి పనులూ, వంటపనుల్లో బాగా ఆరితేరింది సూర్యాంబ. ఇలా పదేళ్లు గడిచాయి.


★★★

"ఏమయ్యా పాపారావ్! అమ్మాయికేమైనా సంబంధాలు చూస్తున్నావా లేదా? నీ వాలకం చూస్తే అసలు అమ్మాయి పెళ్లి ఆలోచనే నీకున్నట్లు లేదు"

"ఏమయ్యా! పెళ్లీడొచ్చిన అమ్మాయిని ఎంత కాలమని ఇంట్లో పెట్టుకుంటావ్? కన్నందుకు ఓ అయ్యచేతిలో పెట్టడం మీ బాధ్యతేగా!" ఇలా అడిగేవాళ్ల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. పిల్లపేరు మీద ఒక్కపైసా కూడా దాచలేకపోయారు ఆ తల్లిదండ్రులు.

★★★

'ఆడపిల్ల పుట్టింది మొదలు ఇదివరదాకా నోయని నోమూ, మొక్కని దైవమంటూ లేదు. ఇంతకాలం మమ్మల్ని కాపాడుతూ వస్తున్న ఆ ముక్కోటి దేవతల్లో ఏ ఒక్కరైనా మా అమ్మాయి వివాహం గురించి ఆలోచించడం లేదంటే మేమేం పాపం చేశామో. చేతిలో చిల్లిగవ్వ కూడా లేని తరుణంలో చిట్టితల్లి నా సూర్యాంబ వివాహమయ్యేదెట్లానో? అంతా అగమ్యగోచరంగా వుంది' అని తలపోస్తూ దేవుడున్నాడని నమ్మే పాపారావు




'కలదు కలండనెడివాడు కలడో లేడో' పద్యం స్ఫురణకు రావడంతో నిరాశా నిస్పృహలతో పడక్కుర్చీలో కూలబడ్డాడు.

"నాన్నా! ఏంటలా వున్నారు? ఏమయింది? ఎందుకు బాధపడుతున్నారు?" అని సూర్యాంబ అడిగేసరికి.. "ఏ సంపన్నుల కుటుంబంలోనో పుట్టకుండా కూటికి గతిలేని ఈ పేదవాళ్లింట్లో ఎందుకు పుట్టావమ్మా?" అంటూ కూతుర్ని కౌగిలించుకుని భోరున ఏడ్చేశాడు పాపారావు చిన్నపిల్లవాడిలా!

★★★

"చూడు పాపారావ్! చాన్నాళ్లుగా నా దగ్గర నమ్మిన బంటులా పడున్నావ్. నేనిచ్చే జీతంరాళ్లు తప్ప నన్నెనాడూ నువ్వు ఏ సాయమూ కోరలేదు. ఇప్పుడైనా అడుగు" అని యజమాని శివానందం అనేసరికి, పాపారావు కళ్లకి దేవుడిలా కనిపించాడు శివానందం.

"బాబుగారూ! అమ్మాయికి పెళ్లి చేయాలన్న ఆలోచన తప్ప ఇంకేం లేదు నా దగ్గర. మీకు చేతనైన సాయం చేస్తే మీకు జీవితాంతం ఋణపడివుంటాను" అని పాపారావంటుంటే.. "సరే తప్పకుండా చేస్తా. అయితే నా కోరికొకటుంది తీరుస్తావా మరి?" అడిగాడు శివానందం.

"పెద్దోళ్లు! మీకు నేను సాయం చేయగల సాయం ఏముంటుంది బాబుగారూ!" అన్నాడు పాపారావు ఆశ్చర్యంగానూ, అమాయకంగానూ.

"మీ అమ్మాయి పెళ్లి ఖర్చులకి నువ్వెంతంటే అంతివ్వడం కాదు. నువ్వడిగిన దానికి రెట్టింపిస్తా! మరి మీ అమ్మాయి సూర్యాంబని మా ఇంటి కోడల్ని చేస్తావా?" అని శివానందం అభ్యర్థనాపూర్వకంగా అడుగుతూంటే ఆనందంతో నోట మాటరాలేదు పాపారావుకి!

**-కొడుకుల సూర్యసుబ్రహ్మణ్యం**(జగిత్యాల)